# ముఖ్యమంత్రి కార్యాలయము

# తెలంగాణ ప్రభుత్వము

పత్రికా ప్రకటన–1 తేదిః 28.8.2014.

వినాయక చవితి పర్వదిన సందర్భంగా తెలంగాణ ప్రజలకు ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ఎదురైన విఘ్నాలన్నీ తొలగిపోయి ప్రత్యేక రాష్ట్రం అవతరించిన తర్వాత జరుపుకుంటున్న మొదటి వినాయక చవితిగా ఈసారి పండుగకు ఎంతో ప్రత్యేకత వుందని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి కూడా విఘ్నాలన్నీ తొలగి మంచిరోజులు వస్తున్నాయని అన్నారు. తెలంగాణ ప్రజలు ఘనంగా, ఆనందంగా గణేష్ ఉత్సవాలను జరుపుకోవాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు. తెలంగాణ ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో, భోగభాగ్యాలతో వర్ధిల్లే విధంగా ఆశీర్వదించాలని భగవంతుడిని ప్రార్థించారు. పర్యావరణానికి హాని జరుగకుండా ప్రజలు పండుగ జరుపుకోవాలని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు.

---

సిపిఆర్ఓ టూ సిఎం